క్లుప్తంగా

ఎస్టీ బాలుర వసతి గృహం తనిఖీ



వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని డీపీఎంఓ సత్యనారాయణ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిని, వసతి గృహం లోని పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలిం చారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలని వార్డెన్‌ను ఆదేశించారు.

బీసీలకు ప్రభుత్వం పెద్దపీట



ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్య క్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వ హించిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును ఆమోదించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్ రావడం వల్ల అర్హత ఉన్న వ్యక్తులకు ఉద్యో గాలు వస్తాయన్నారు. బీసీలకు ఉన్నత స్థానం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామన్నారు. కిషోర్, రంజిత్, ఖలీల్, సర్దార్, ఆయూబ్, ప్రసాద్, రాంబాబు, గీయా, శ్రీను పాల్గొన్నారు.

న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి


వెంకటాపురం(కె): భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని గోం డ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభు త్వాన్ని కోరారు. భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే ఆదివాసీ యువతకు న్యాయం జరుగుతుందని అన్నారు.

అక్రమ పట్టాలను రద్దు చేయాలి



వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఇప్ప గూడెంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న లంక భూములకు గిరిజనేతరులు అక్రమ పట్టాలు పొందారని వారి పట్టాలను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ లక్ష్మిరాజ య్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ.. అక్రమ పట్టాలను రద్దు చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. నాయకులు కుమ్మరి శ్రీను, కట్ల నర్సింహాచారి, జొన్నల నాగేశ్వరావు, గొంది రమణయ్య తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు



ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి–పస్రా మధ్య లోని గట్టమ్మ గుడి సమీపంలో కారు చెట్టును ఢీ కొట్టిన ఘటన మంగళవారం చోటు చేసుకుం ది. ఈ ఘటనలో నలుగురు భక్తులు గాయప డ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మహబూ బాబాద్ జిల్లా తొర్రూర్‌కు చెందిన వ్యక్తులు మే డారం సమ్మక్క–సారలమ్మలను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో కారులో వస్తుండగా అ దుపు తప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీధర్‌చారి తీవ్రంగా గాయప డగా, దీపక్, ప్రవీణ్‌కుమార్, భద్రు, కిరణ్‌కు గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వ హించి ములుగులోని ఆస్పత్రికి తరలించారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

కాటారం: పదో తరగతి పరీక్షలను పురస్కరిం చుకొని మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, ఆదర్శ హైస్కూల్‌లో ఏర్పాటు చేస్తున్న పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ నాగరాజు మంగళ వారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో తాగు నీటి, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆరా తీశారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

అసంపూర్తిగా కొత్తభవన నిర్మాణం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీ చిరుతపల్లిలో ఉన్న చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. స్లాబ్ పైకప్పు పెచ్చులుడి పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, 2012 సంవత్సరంలో భద్రాచలం ఐటీడీఏ నుంచి పాఠశాలకు కొత్త భవనం నిర్మించేందుకు రూ.కోటి నిధులు మంజూరు చేశారు. కాగా, కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేయ కుండానే అసంపూర్తిగా వదిలి పెట్టాడు. దీనికి తోడు జిల్లాల పునర్ విభజనతో వెంకటాపురం మండలం భూపాలపల్లి జిల్లాలోకి తిరిగి ములుగు జిల్లాలోకి రావడంతో కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులకు నిధులు సరిపోవడం లేదంటూ వదిలి పెట్టి వెళ్లి పోయాడని గ్రామస్తులు తెలిపారు. కాగా, జిల్లా మారడంతో ఈ భవన నిర్మాణ పనులపై భద్రాచ లం ఐటీడీఏ అధికారులు పర్యవేక్షణ చేయలేదని దీంతో పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పాత భవనం స్లాబ్ పెచ్చులు పడుతుండటంతో తరగతి గదులను అసంపూర్తిగా ఉన్న కొత్త భవనం లోకి మార్చారు. కాగా ఆ భవనంతో విద్యార్థులకు కావాల్సిన తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు, ఏటూరునాగారం ఐటీడీఏ అధికారు లు ఈ విషయం పై దృష్టి సారించి పాఠశాల భవనం పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామ స్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న పాఠశాల కొత్త భవనం



పెచ్చులు ఊడుతున్న పాత భవనం

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

ములుగు రూరల్: అంగన్‌వాడీల వేతనాలను ప్రభు త్వం తక్షణమే పెంచాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 48గంటల మహాధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండోరోజు కార్యక్రమంలో భాగంగా వంటావార్పు చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారి రాజ్‌కు మార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా నాగయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయ మైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిం చాలన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలన్నారు. పెండింగ్ టీఏ, డీఏ బిల్లు లను విడుదల చేయాలన్నారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే దిశగా తీసుకొస్తున్న పీఎంశ్రీ, నూతన జాతీయ విద్యా విధానాన్ని విరమించు కోవాలన్నారు. అంగన్‌వాడీల రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ జీఓను సవరించి విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి, మెనూ చార్జీలను పెంచాలన్నారు. మినీ అంగన్‌వాడీ టీచ ర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించి పది నెలలు గడు స్తున్నా వేతనాలు చెల్లించడం లేదన్నారు. సమస్య లు పరిష్కరించని పక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి భీరెడ్డి సాంబశివ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్, హుస్సేన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, బాలేశ్వర్, యూనియన్ జిల్లా నాయకు లు పద్మారాణి, జమునారాణి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సరిత, వనమాల, పార్వతి, లక్ష్మీనర్సమ్మ తదితరు లు పాల్గొన్నారు.



కలెక్టరేట్ కార్యాలయ అధికారి రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాగయ్య

ఏఐ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ సభ్యుడు అహ్మద్

ములుగు: పోటీ ప్రపంచంలో దూసుకపోతున్న ఏఐ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత విద్యా బోధన, ల్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎం అహ్మద్ సూచించారు. ఈ మేరకు ఆయన ములుగు మండల కేంద్రం, మల్లంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలు, బండారుపల్లి మోడల్ పాఠ శాల, వెంకటాపురం(ఎం)లో జెడ్పీ, ఉన్నత పాఠశా లలు, జవహర్‌నగర్ కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థు లందరూ అభ్యసన ఫలితాలు సాధించేలా ప్రణాళిక తో బోధన చేయాలని సూచించారు. బోధనలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం)ను ఉప యోగించాలన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు తనదైన శైలిని కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠ శాలలకు రోల్‌మోడల్‌గా గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు, ప్రశ్నపత్రంలోని అకాడమిక్ స్టాండర్డ్స్ ప్రకారం ప్రశ్నాపత్రాలు సిద్ధం చేసే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 31 వరకు ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ ఎండ్ లైన్ టెస్ట్ నిర్వహించి తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.



ములుగు: ఏఐ గురించి వివరిస్తున్న అహ్మద్

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, జెండర్ అండ్ ఈక్విటీ కో ఆర్డినే టర్ గ్యాదరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే మంచి మార్కులు

వెంకటాపురం(ఎం): ప్రణాళికతో చదివితే మంచి మార్కులు సాధించవచ్చని ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎం అహ్మద్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశా లను ఆయన సందర్శించి పదో తరగతి విద్యార్థుల తో మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులను ప్రశ్నలు అడుగుతూ వారి నుంచి సమాధానాలు రాబడుతూ పరీక్షల భయాన్ని తొల గించేలా దిశనిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు సమ యపాలన పాటిస్తూ పాఠశాల బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, హెచ్ఎం రాధిక, ఉపాధ్యాయులు జన గాం బాబురావు, రవీందర్ ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: వీడ్కోలు సమావేశంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



ఏటూరునాగారంలో..

గోవిందరావుపేట: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని పస్రా సీఐ రవీందర్, భూపాలపల్లి ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. మండలంలోని చల్వాయి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు మల్లా రెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి సీఐ రవీందర్, ఎస్సై సుధాకర్ హాజరయ్యారు. కాగా పదో తరగతి విద్యా ర్థులకు మట్టెవాడ సీఐ గోపి పరీక్ష సామగ్రి పంపిం చగా వారు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలి అని అన్నారు. ఉపా ధ్యాయులు చంద్రారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రమాదే వి, శ్రీనివాస రావు, రమణమూర్తి, సుదాకర్, సా రయ్య, బాబు, అన్నపూర్ణ, శ్రీదేవి, స్వాతి, స్రవంతి, శరణ్య, అవంతిక, సమ్మయ్య పాల్గొన్నారు.



గోవిందరావుపేట: మాట్లాడుతున్న సీఐ రవీందర్

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: పదోతరగతి పరీక్షల్లో విద్యార్థు లు వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మం చి పేరు తీసుకురావాలని హెచ్ఎం తోలెం దేవదాస్ కోరారు. మంగళవారం మండలంలోని కొడిశాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష ప్యాడ్లు, పెన్ను లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు రవీందర్, జగపతిరావు, యాలం ఆదినారాయణ, సిద్దబోయిన చొక్కారావు, అశోక్ సాంబయ్య, భాస్కర్, లక్ష్మయ్య, వెంకటే శ్వర్లు, కృష్ణా పాల్గొన్నారు.

భవిష్యత్‌పై దృష్టి పెట్టాలి

ఏటూరునాగారం: విద్యార్థులు ఉన్నత చదువులతో భవిష్యత్‌పై దృష్టి ముందుకు వెళ్లాలని చిన్నబోయిన పల్లి హెడ్మాస్టర్ నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళ వారం మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఉపాధ్యాయులు లక్ష్మణ్, రమేశ్, సత్యనారాయణ, పాపారావు, బుచ్చయ్య, కి రణ్, భానోతు శ్రీనివాస్, నర్సింగరావు, నాగరా జు, వెంకన్న, అశ్విని, కిషన్, గిరిబాబు, లక్ష్మీనారా యణ, డిప్యూటీ వార్డెన్ రాజారాం పాల్గొన్నారు.

‘పది’లో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి

- ఏటీడీఓ క్షేత్రయ్య

వెంకటాపురం(కె): పదో తరగతి ఫలితాల్లో విద్యార్థు లు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయు లు కృషి చేయాలని ఏటీడీఓ క్షేత్రయ్య అన్నారు. మండల పరిధిలోని చిరుతపల్లి–2 బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించి పాఠశాల రికార్డులు, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్య సమ స్యలు తలెత్తితే తక్షణమే ఏఎన్ఎంకు తెలపాలని సూచించారు. పాఠశాలలో నీటి సమస్యతో పాటు విద్యుత్ సమస్య ఉందని విద్యార్థులు ఆయన దృ ష్టికి తీసుకురావడంతో పరిష్కారానికి కృషి చేస్తా మని హామీ ఇచ్చారు. హెచ్ఎం నాగరాజు ఉన్నారు.



మాట్లాడుతున్న క్షేత్రయ్య

శివాలయం వద్ద చెత్తాచెదారం తొలగింపు



ముళ్ల పొదలు తొలగిస్తున్న యువకులు

వాజేడు: మండల కేంద్రంలో 50 ఏళ్ల క్రితం నిర్మిం చిన శివాలయం మూతపడింది. గ్రామంలో శివాలయం ఉండాలని గ్రామంలోని యువకులు ఒక టీమ్‌గా ఏర్పడ్డారు. మూతపడిన శివాలయాన్ని తెరిపించడం కోసం యువత ముందుకు వచ్చారు. గుడి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో స్వచ్ఛందంగా కదిలి వచ్చిన యువకులు, గ్రామస్తు లతో కలిసి మంగళవారం చెత్తాచెదారం తొలగిం చారు. గుడి చుట్టు పక్కల పెరిగిన చెట్లను, పొద లను తొలగించి చెట్లను ట్రాక్టర్ సహాయంతో దూరంగా తరలించారు. డోజర్ ట్రాక్టర్ సహాయం తో గుడి ప్రాంగణాన్ని చదును చేశారు. గుడి విశిష్ట తను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పునఃప్రారంభించడం కోసం ప్రయత్నం చేయను న్నట్లు యువకులు తెలిపారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్

ఏటూరునాగారం: అధికార పార్టీలో ఉన్న నాయకు లు ప్రజలకు జవాబుదారీగా ఉండాలే కాని వ్యక్తిగత విమర్శలు చేసి పెద్ద గొప్ప అనుకోవడం అవివేకమ వుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమ ణయ్య, తాడూరి రఘు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టౌన్ అధ్యక్షుడు ఖాజాపాషా అధ్యక్షతన విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు సమావేశంలో మాట్లాడిన మాటలను వక్రీకరించి వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. ములుగు నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలవకున్నా ములుగును జిల్లా గా కేసీఆర్ ప్రకటించారన్నారు. ప్రజా సమస్యలు, జిల్లా అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టి పెట్టాలే తప్పా వ్యక్తిగత ఆరోపణలు చేసుకొని వారి స్థాయిని దిగజార్చుకోవద్దు అన్నారు. ఈ కార్యక్ర మంలో మల్లారెడ్డి, అశోక్, సప్పిడి రాంనర్సయ్య, కాళ్ల రామకృష్ణ, ఖలీల్, బోజారావు, చంద్రబాబు, కావిరి చిన్ని కృష్ణ, రాంబాబు, ధన్నపునేని కిరణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

చర్య తీసుకోవాలని ఫిర్యాదు



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ములుగు: సామాజిక మాధ్యమాల్లో మంత్రి సీత క్కను అసభ్యపదజాలంతో దూషిస్తూ పోస్టును షేర్ చేసిన బీఆర్ఎస్ నాయకురాలు చింతల్ గీతారెడ్డిపై చర్య తీసుకోవాలని మంగళవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వర్ రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ.. మంత్రి అనే గౌరవం లేకుండా ఫేస్‌బుక్‌లో ఇష్టానుసారంగా పోస్ట్ చేయడం బాధా కరం అని అన్నారు. పోలీసులు పోస్టును పూర్తిగా విని గీతారెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, మం డల బీసీ సెల్ అధ్యక్షుడు పొడాల ఓంప్రకాశ్, కోశా ధికారి ఓడ రాజు, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి మాదారపు రాజు, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, సమ్మయ్య ఉన్నారు.

వర్గీకరణను తప్పులతడకగా చేయొద్దు

- తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింతకృష్ణ

గోవిందరావుపేట: ఎస్సీ వర్గీకరణను తప్పులతడక గా చేయొద్దని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎల గందుల మొగిళి ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన కార్య క్రమానికి చింత కృష్ణ మంగళవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిని మందకృ ష్ణమాదిగ కలిసి వర్గీకరణ క్యాబినెట్ ఆమోద రిపోర్ట్ లో కొన్ని కులాలకు గ్రూప్‌లు కేటాయింపు సరిగా లేదని వాటిని సరిచేయాలని కోరినట్లు తెలిపారు. అయిన రాష్ట్ర ప్రభుత్వం సరిచేయకుండా ఎస్సీ వర్గీకరణ చేయాలనుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల నాయకులు, ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న చింత కృష్ణ

ఆర్మీ సేవలపై విద్యార్థులకు అవగాహన

వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో మంగళవారం ఆర్మీ అధికారులు గురుదల్ సింగ్, ప్రేమ్ శర్మలు ఆర్మీ దేశానికి చేస్తున్న సేవలపై ఐటీఐ విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఆర్మీ పని విధానం, దేశానికి చేస్తున్న సేవ, ఆర్మీలో చేరడానికి గల అవకాశాలు తదితర విషయాలపై వివరించారు. వచ్చే డిసెం బర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించే ఆర్మీ రిక్రూట్మెం ట్‌లో ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, యాద గిరి, సుజిత్ సన్నీ, శ్రీనివాస్, రామ్ ప్రసాద్, సత్య నారాయణ, వనజ ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఇసుక లారీ సీజ్



ఏటూరునాగారం: మండల కేంద్రం లోని చిన్నబోయినప ల్లి వద్ద భద్రాద్రికొత్త గూడెం జిల్లా నుంచి అధికలోడుతో వస్తున్న ఇసుక లారీని రెవెన్యూ జూనియర్ అసిస్టెం ట్లు నాగేశ్వర్‌రావు, శంకర్‌తోపాటు పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. చిన్నబోయినపల్లి చెక్‌పోస్టు వద్ద ఇసుక లారీలను తనిఖీ చేస్తున్నట్లు వారు తెలిపారు.

జామాయిల్ తోటలో మంటలు

వాజేడు: మండల పరిధిలోని మండపాక గ్రామ సమీపం లో జామాయిల్ తోటలో మంగళవారం మంటలు అం టుకున్నాయి. చెత్తా చెదారం ఉండటంతో మంటలు వ్యాపిస్తున్నాయి. స్థానికులు అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించారు.



మెనూ ప్రకారం భోజనం

- మండల ప్రత్యేక అధికారి నరేశ్

కాటారం: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అం దించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, మం డల ప్రత్యేక అధికారి నరేశ్ తెలిపారు. కాటారం మండలం మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠ శాలను మంగళవారం డీఆర్‌డీఓ అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, తరగతి, హాస్టల్ గదులు, కంప్యూటర్ రూం, వంట గది, డైనింగ్‌హాల్, ఆర్‌ఓ ప్లాంట్, టాయిలెట్స్, శానిటే షన్ పనులను పరిశీలించారు. తరగతుల నిర్వహ ణ, మెనూ అమలు తీరు, సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ వహించాలని, ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. డీఆర్‌డీఓ వెంట ఎంపీడీఓ బాబు, ఎంపీఓ వీరస్వా మి, పంచాయతీ కార్యదర్శి రాకేశ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.



స్టోర్‌రూంను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ నరేశ్

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కన్నాయిగూడెం: మండల పరిధిలోని ముప్పనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. అలాగే గుర్రేవుల జిల్లా పరిషత్ పాఠశాలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు బిల్ల ప్రశాంత్, దుర్గం హహేందర్, జనగం కిరణ్, శనేష్, దుర్గంరాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



గుర్రేవులలో పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు